నాలుగు పేజీలు ఐ. జి. 0—1—0

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

ఫోన్ నెం. 4280

హైదరాబాద్ 18—2—55 శుక్రవారము

గోలకొండపత్రిక
సంవత్సరి చందా బి.జి. రు. 25— 0—0
ఆరుమాసముల చందా „ 13— 0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మేనేజరు
గోలకొండ పత్రిక

స్థాపితము 1925 రిజిస్టర్డు H నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 40

ఇండో - గోవా రైల్వే సత్యాగ్రహం

కానిల్‌రాక్, ఫిబ్ర 17

పూనాలోని గోవా విమోచనసమితి ఆధ్వర్యాన శ్రీ భాపు సాహెబ్ నాయక్ వారి 11 మంది వలంటీర్లు రైల్వే సత్యాగ్రహం ప్రారంభించడంతో గోవా ఇండియాలకుపోవు రైళ్ళ రాకపోకలు గత రాత్రి 12 గంటలకుండి పూర్తిగా బంధయ్యాయి. గత రాత్రి 9-30కుండి వలంటీర్లు త్రివర్ణ పతాకాన్ని పట్టాలపై ప్రతిష్ఠించి కానిల్‌రాక్‌కు అర మైలు దూరాన రైలుపాటపై ప్రాణాధారం పడ్డారు. వీరు ఆ సాయంత్రం పెద్ద ఊరేగింపు జరిపారు. కస్టమ్స్, పోలీస్, రైల్వే ఉన్నతాధికారులంతా కానిల్‌రాక్ చేరారు. ఈ సత్యాగ్రహం నిరవధికంగా సాగగలదు.

ఫార్మోజా వివాదం పెద్దయుద్ధానికిదారితీయదని నెహ్రూ విశ్వాసం

రాజప్రముఖ్ ప్రసంగానికి 24 సవరణలు

నిర్మల నిష్పక్షపాత బుద్ధితో ప్రతిపక్షాలు వ్యవహరించాలని శ్రీ ఎం. నరసింగరావు

హయిద్రాబాద్, ఫిబ్ర 17

రాజప్రముఖ్ ప్రసంగాభినందన తీర్మానానికి ఈనేటి రాష్ట్ర అసెంబ్లీలో 24 సవరణలు ప్రతిపాదింపబడ్డాయి. నేడు 13 మంది ప్రతిపక్షసభ్యులు కాంగ్రెస్ సభ్యులు చర్చలో పాల్గొన్నారు. రేపుకూడా చర్చలు సాగి తీర్మానంపై ఓటుగైకొనబడుతుంది.

రాష్ట్రాల పునర్విభజన కమిషన్ వచ్చినప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం హయిదరాబాద్ విభజనపై మౌనం వహించడాన్ని నిరసిస్తూ ఒక సవరణ పత్రికి పాదింపబడింది. నిజాంకు, మాజీ జాగీర్దారులకు నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం చర్యలుతీసికోవాలనందుకు మరో సవరణద్వారా నిరసన చూపబడింది. నిరుద్యోగ సమస్య, వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల నిర్ణయం, ఇనాంలు గ్రాంట్లు రుసుముల రద్దు, షెడ్యూల్డు కులాలు కొండజాతులు వెనుకబడిన తరగతుల అభ్యున్నతి, కల్లుగీత పారిశ్రామికుల సమస్య, గృహసమస్య, వ్యవసాయధరలు తగ్గింపడాన్ని నిరోధించలేకపోవడం, రాజకీయఖైదీలు, అవినీతి నిర్మూలన, కొద్దారీ శాసనంతో పాటు మున్నగు వివిధసమస్యలాధారంగా కేసు రాజప్రముఖ్ ప్రసంగాభినందన తీర్మానానికి ప్రతిపక్షాలవారు సవరణలు తెచ్చారు. మరో సవరణద్వారా కాంగ్రెస్ సోషలిస్టు వ్యవస్థా నిర్మాణానికి కంకణం కట్టుకున్నప్పటికీ పారిశ్రామిక విధానం మారనందుకు నిరసన తెలుపబడింది.

మొత్తానికి ప్రతిపక్షసభ్యులు తమ విమర్శలద్వారా 1954-55 లో ప్రభుత్వకృషి నిరాశాకరంగా ఉందనీ ప్రభుత్వం పరిష్కరించడంలేక పోయిన అంశాలన్నీ రాజప్రముఖ్ ప్రసంగములో ప్రస్తావింపకపోవడం లేదనీ రాజప్రముఖ్ ప్రసంగం అభివృద్ధి నిరోధక విధాన ప్రకటనమనీ తేల్చారు.

ప్రశ్నోత్తరాల సమయానంతరం సి.హెచ్. వెంకట్రామారావు [పి. డి. ఎఫ్.] ఒకవాయిదా తీర్మానంద్వారా జిల్లాల్లో పోలీసు అత్యాచారాలను గురించి చర్చించాలని కోరారు. కాని రాజప్రముఖ్ ప్రసంగానికి సవరణలపై యీ విషయాన్ని చర్చించ వచ్చునని స్పీకర్ వాయిదా తీర్మానాన్ని త్రోసిపేశారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీదేశపాండే రెండు సవరణలు తెచ్చారు.

శ్రీ ఎం. నరసింగరావు [కాం] మాట్లాడుతూ నిష్పాక్షిక బుద్ధితో నిర్మల మనస్సుతో పరిస్థితులను అవగాహన చేసుకోవలసిందని ప్రతిపక్ష సభ్యులను కోరారు. విధ్వంసవాద విమర్శ వల్ల లాభముండదు. ప్రజాస్వామ్యములో ప్రజల సహకారం అత్యవసరం. కృతజ్ఞతాచర్యలు మాని ప్రభుత్వ కార్యక్రమాల అమలునకు ప్రతిపక్షాలు తోడ్పడాలి. చట్టాన్ని ప్రతివారూ గౌరవించాలి అనిఆయనఉద్బోధించారు

శ్రీ అనంతరెడ్డి [యు.పి.పి.] కాంగ్రెస్ తలపెట్టిన సోషలిస్టు వ్యవస్థా నిర్మాణాన్ని విమర్శించారు. వేదుల చర్చలో లక్ష్మీనరసింహారెడ్డి. సి.హెచ్. వెంకట్రామారావు. వి. వెంకట్రామారావు. బి. కృష్ణయ్య, ఎ. రాజరెడ్డి, గోపాలరావు, టి. డి. దేశముఖ్, వి. వెంకయ్య, వి. రామిరెడ్డి, కె.ఎల్. నరసింహారావు, జె. ఆనందరావు, [అందరూ పి. డి. ఎఫ్.] గార్లు పాల్గొన్నారు. [ఎ.ఎన్.ఎస్. యు.పి.ఐ.]

పశ్చిమ మధ్యప్రాచ్యదేశాలపర్యటన ముగించుకొని రాజధానికి ప్రధానిరాక

వరశుల్క నిరోధం

అతిముఖ్యమైన బిల్లును కాంగ్రెసు శాసనసభ్యుల చర్య

హైదరాబాద్, ఫిబ్ర 17

రాష్ట్రంలో వరకట్నం యివ్వడం తీసుకోవడాన్ని చట్టవిరుద్ధంచేసే ఒక అతిముఖ్యమైన సాంఘిక శాసనాన్ని సిద్ధాంతరీత్యా నేడు కాంగ్రెసు శాసనసభా పార్టీ ఆమోదించినది. 1934 బొంబాయిచట్టంద్వారా వివాహతుల్కాల రద్దు బిల్లు రూపొందించబడుతుంది.

మధ్య తరగతులలోని కలితండ్రులు తమ కుమార్తెలకు వరకట్నాలు యివ్వలేక చాల బాధలకు గురిఅవుతూ ఫలితంగా అనేక విషాద ఘటనలకు దారితీస్తున్న తీరుకు పరిహారాన్ని రూపు మాపాలని ఈ చర్యకు ఉద్యమించినవారు కోర్కొన్నారు.

న్యూఢిల్లీ, ఫిబ్ర 17

ఫార్మోజా సమస్యవల్ల ఏర్పడిన పరిస్థితి అత్యంత తీవ్రతరం గానే ఉన్నప్పటికీ యీ సమస్య కారణంగా సంపూర్ణ యుద్ధచర్యలే తీసుకోబడగలవన్న అనుమానం తనకేమాత్రం లేదని భారతప్రధాని పండితనెహ్రూ నేడిక్కడ స్పష్టపరిచారు.

ప్రధాని నెహ్రూ లండన్‌లో కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి వెళ్ళి యీనేటి తిరిగి రాజధానికి చేరారు. ఆయనతోపాటు వి. కె. కృష్ణమేనన్, ఎన్. ఆర్. పిళ్ళెలు కూడావచ్చారు. పాలం విమానాశ్రయంలో ఆయనను రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, కేంద్రమంత్రులు, రాయబారవర్గాలసభ్యులు, ఢిల్లీ రాష్ట్ర మంత్రులు, అధికారప్రముఖులు సుస్వాగతమిచ్చారు.

విమానాశ్రయంలో తనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ ఫార్మోజాపై చర్చలు జరిగేముందు లాంఛనప్రాయంగా సంప్రదింపులు కొన్ని జరగాలని పునరుద్ఘాటించారు.అవసరమైతే యీలాంఛనప్రాయ సంప్రదింపులకు ఇండియానాయకత్వం వహించగలదని ఆయన ప్రకటించారు. ఫార్మోజా చర్చల్లో తైవాన్‌కు కూడా ప్రాతినిధ్యం ఉండాలని మీరు సూచించారా అన్న ప్రశ్నకు నెహ్రూ జవాబిస్తూ నేనేమీ కూచించలేదనీ నా మనస్సులో జెనీవా సమావేశం వంటి సమావేశం జరగాలని మాత్రమే ఉందనీ ప్రాతినిధ్యం ఉన్నా లేకున్నా సమస్యకు సంబంధించిన వారంతా సంప్రదించడానికి అందుబాటులో ఉండాలనీ అన్నారు.

నెహ్రూ యుగోస్లావియా పర్యటన

భారత ప్రధాని నెహ్రూ యుగోస్లావ్ అధ్యక్షుడు టిటో ఆహ్వానాన్ని అంగీకరించారనీ బహుశా నెహ్రూ యీ వేసవిలో యుగోస్లావియా పర్యటనకు వెళ్ళగలరనీ నేడు తన యుగ్ వార్తాసంస్థ ప్రకటించింది.

బొంబాయికి ఆగమనం

ఈనేటి సరిగా 1405 గంటలకు భారత ప్రధాని నెహ్రూ లండన్‌నుండి బొంబాయి చేరుకున్నారు. ఆయన చార్లెట్ రంగు షేర్వాణీ, తెల్లని చుడీదార్ పైజామా ధరించిఉన్నారు. గవర్నర్ శ్రీ కన్హయ్యా ముఖ్యమంత్రి మురార్జీ, శ్రీమతి కృష్ణ హాతీసింగ్, బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ జ్విస్టు మున్నగువారు ఘనస్వాగతమిచ్చారు. కొంతసేపు రాజభవన్‌లో విశ్రమించి తిరిగి సాయంత్రం 4 55 లకు బయలుదేరి నెహ్రూ న్యూఢిల్లీ చేరుకున్నారు.

బొంబాయిలో విలేఖరులతో మాట్లాడుతూ ఆయన కామన్వెల్తు ప్రధానుల సమావేశము ఫార్మోజా తీవ్రస్థితి కలిసి వచ్చాయనీ అన్ని విషయాలూ కాము లండన్‌లో చర్చించామనీ నిర్ణయమూ తీసుకోబడకపోయినా ఆవర్చల దృష్ట్యా ఏదేశ విధానాన్ని ఆ దేశం స్థిరపరుచుకోవచ్చునని అన్నారు.

ఇండియా నవచైనాను గుర్తించినది. ఫార్మోజా పరిదేశంగా మనం భావించడం లేదు. ఫార్మోజా చైనాలోనిదేనని ఇండియాఅభిప్రాయంఅని నెహ్రూ స్పష్టపరిచి ఫార్మోజా పరిష్కారానికి ప్రత్యేక సమావేశం అవసరమనీ అవసరమైన స్థలాల్లో ఇండియా సాయపడుతూ నే ఉండగలదనీ అన్నారు.

ఆఫ్రోఏషియన్ సమావేశంవల్ల తాము పర్యటించివచ్చిన దేశాల్లో ఎక్కడ ఆసక్తి వెల్లడించబడిందనీ కూడా ఆయన తెలిపారు.

కెయిరోలో సంయుక్తప్రకటన

భారతప్రధాని నెహ్రూ ఈజిప్టు ప్రధాని నాసిర్‌లు జరిపిన చర్చలపై కెయిరోలో గతరాత్రి ఒక సంయుక్త ప్రకటన వెల్వడింది. ఉభయ ప్రధానులూ దూరప్రాచ్యమధ్య ప్రాచ్య అగ్నియాసియా వ్యవహారాలుచర్చించారనీ అన్ని అంతర్జాతీయ సమస్యలపై ఏకాభిప్రాయులై ఉన్నారనీ ప్రపంచ యుద్ధనివారణకు అన్ని ప్రయత్నాలు చేయాలని నిశ్చయించారనీ సైనిక సంఘటనలు నిరసించారనీ యీ ప్రకటనలో ఉంది. కలోనియల్ స్వాతంత్ర్యోద్యమాలకు ఇరువురూ సానుభూతితో ప్రకటించారనీ తిరిగి వీరిరువురు ఢిల్లీలోను, ఆఫ్రోఏషియా సమావేశసందర్భంగా ఇండోనేషియాలోను కలిసి మాట్లాడుకోగలరనీ యీ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ప్రభుత్వోద్యోగాల్లో చేరే వయః పరిమితి

25నుండి మామూలుగా 30 సం॥ రాలకు తిరిగి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్, ఫిబ్ర 17

హైదరాబాద్ ప్రభుత్వం సివిల్ సెర్వెంట్సు ఉద్యోగాల్లో చేర్చుకోడానికి అర్హతకలిగి ఉండే వయః పరిమితిని 25 నుండి పెంచుతూ 30 సంవత్సరాలకు తిరిగి పెంచుతూ ప్రకటన చేసింది. ఇన్ ఫీరియర్ ఉద్యోగాలకు వయః పరిమితి 30నుండి 35 సంవత్సరాలకు పెంచబడింది కూడా.

1953 సెప్టెంబరు 27నుండి నేటివరకూ ప్రభుత్వోద్యోగాల్లోకి రిక్రూట్ చేసుకోడం ఆపివేయబడినందున రిక్రూటు అయినవారు తిరిగిఉద్యోగాల్లో చేరేందుకు వీలుగాను పరిగణించడానికు ప్రభుత్వోద్యోగాల్లో చేరే అవకాశం లభించకుండా పోగలదనుకున్న వయః పరిమితి 25 నుండి 30 కి మామూలుగా పెంచాలని వ్యక్తులు, సంస్థలూ కూడా ఆందోళన చేసినందున ప్రభుత్వం యీ మార్పు కావించింది.

(యు.పి.ఐ.)

చైనా కోస్తాదీవులు

కమ్యూనిస్టుచైనాకు అప్పగించడం శాంతికి తోడ్పడదని డల్లస్

న్యూయార్క్, ఫిబ్ర 17

కమ్యూనిస్టు చైనాకు దాని కోస్తా సమీపంలోగల ద్వీపాలను ఇచ్చివేయుటకు శాంతికి దోహదపడుతుందో కాదోఅన్నదానా స్పష్టంగా ఉన్నదని యు. ఎస్. స్టేట్ సెక్రెటరీ జాన్‌ఫాస్టర్ డల్లస్ అభిప్రాయపడినాడు. ఇక్కడ విదేశ వ్యవహారాల విధాననంపు సమావేశమందుమాట్లాడుతూ క్విమోయిమాట్సు ద్వీపాలను ప్రస్తావించక పోయినా సూచన మాత్రంగా పై అభిప్రాయాన్ని తెలుపరించారు.

డల్లస్ ఇలా తెలిపారు:- జాతీయ చైనా కమ్యూనిస్టుచైనాకు చైనా ప్రధాన భూభాగమునకు సమీపంలోగల ద్వీపాల ఇచ్చివేయవలెనని సూచించబడుచున్నది. ఈ ద్వీపాలు ఇచ్చివేయడం వల్ల దూరప్రాచ్యంలో శాంతికిదోహదం కాగలదని నేను తలవను. యునైటెడ్ స్టేట్సు చైనా కోస్తానమీపంలోగల దీవులనూర్చి ఫార్మోజాకు ఎట్టి హామీని ఇవ్వలేదు. ఫార్మోజా దాని సమీపదీవులను రక్షించుటకే జాతీయచైనాపరిపాలనయునైటెడ్ స్టేట్సుమధ్య జరిగిన రక్షణ ఒప్పందం తోడ్పడగలదు. కమ్యూనిస్టుచైనా ప్రధాని చౌ ఎన్ లై తమ పూర్తిబలాన్ని వినియోగించి ఫార్మోజాను ఆక్రమించు కొనగలమని ఇచ్చుకు కోస్తాదీవుల ఆక్రమించుకొనుటకు అందుకు అంకురార్పణ వంటిదని వ్యక్తపరిచాడు. ఈ విధంగా చైనీస్ కమ్యూనిస్టులే ఫార్మోజా రక్షణకు కోస్తాదీవులకు సంబంధాన్ని కలుపుకున్నారు. [యు-పి-ఐ

తెలంగాణలో ధేబర్ పర్యటన

వరంగల్, మెదక్, భువనగిరి, జనగామ, ఆలేరులలో

హయిద్రాబాద్, ఫిబ్ర 17

ఏప్రిల్ రెండవ వారంలో హయిద్రాబాద్ వస్తున్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు.ఎన్. ధేబర్ రాష్ట్రంలోని కొన్ని గ్రామీణ ప్రాంతాలలో కూడ పర్యటిస్తారని తెలుస్తున్నది.

తెలంగాణములో ఆయన వరంగల్, ఆలేరు, జనగామ, భువనగిరులలోను, నుల్బర్గా, మెదక్ జిల్లాలలోను పర్యటిస్తారు.

నగం కాలిన శవం పోలీసు స్వాధీనం

సంగారెడ్డిలో ఒక యువతి ఆత్మహత్య కేసు

హైదరాబాద్, ఫిబ్ర 17

సంగారెడ్డిపట్ట స్మశానంలో చితిమీద నగం కాలిన ఒక యువతి శవాన్ని పోలీసులు తుంటలార్చి పోస్టుమార్టం కొరకు స్వాధీన పరచుకున్నారు.

సంగారెడ్డి అనర్దార్ పట్వారీ కోడలు కమలాబాయి అనుకూమె నిన్న ఒకబావిలో పడి చనిపోయింది. ఆత్మహత్యగా పోలీసులు పంచనామా జరిపి తేల్చారు. శవాన్ని చితిపై పెట్టి దహిస్తుండగా ఆశవంపై దౌర్జన్యం జరిగినట్లు గుర్తులున్నాయని తెలిసి. డి ఎస్.పి, వచ్చిచితిని ఆర్పించి నగం దహనమైన ఆ శవాన్ని స్వాధీనపరుచుకున్నారు. (ఎ.ఎన్.ఎస్.)

విద్యాసంస్కరణలు

మంత్రి ఎల్లోబోట్టు వివరణ

హయిద్రాబాదు, ఫిబ్ర 17

రాష్ట్ర విద్యామంత్రి శ్రీగోపాలరావు ఎల్లోబోట్టు అన్వరుల్ ఉలూంకళాశాల, అన్వరుల్ ఉలూం కామర్సు పాఠశాలల వార్షికోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ మూడేండ్ల డిగ్రీకోర్సును ప్రవేశపెట్టడంతో ఇంటర్మీడియట్ పరీక్ష అదృశ్యమై ప్రస్తుతపు ఇంటర్మీడియట్ కళాశాలలు డిగ్రీకళాశాలలు కావడం లేక హైయర్ సెకండరీ పాఠశాలలుగా మారిపోడంజరుగుతుందన్నారు- ఉన్నత విద్యారంగంలో ప్రయివేటు కృషిలో తనకు సహకారమున్నదని మంత్రి అన్నారు-

నమాజంలోని ప్రస్తుత పరిణామ భవిష్యత్ అవసరాలను ఆదుకోవడానికిగాను విద్యావిధానంలో మార్పులకు నిర్ణయంచబడిందని శ్రీ ఎల్లోబోట్టు అన్నారు— సెకండరీ విద్యా పునర్నిర్మాణం, బహుళప్రయోజక ఉన్నత పాఠశాలలు నెలకొల్పడం, మూడేండ్ల డిగ్రీకోర్సులనుగురించి వివరించి నూతన ప్రణాళికను చాలజాగ్రత్తతో తయారు చేయాలన్నారు-

మంత్రి బహుకుతుల వర్సిటీదానం గావించారు- నవాబ్ జైనియార్జంగ్ బహదూర్ మంత్రిని ఆహ్వానించారు- ప్రిన్సిపాల్ నయ్యదుఅలీఅక్బర్ కళాశాల నివేదికను చదివారు.

(యు- పి- ఐ)

నేర విచారణ

వాయిదావేయుటకు వివాహం సబబైన కారణమా

కలకత్తా, ఫిబ్రవరి 17

క్రిమినల్ కేసు విచారణ వాయిదా వేయుటకు వివాహం ఒక సమంజసమైన కారణం కాగలదా? కలకత్తా ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటు ఒక నిందితుడు తన నేర విచారణలో పాల్గొనకుండుటకు వివాహమును కారణముగా పేర్కొనగా అంగీకరించారు.

స్థానిక పరిపాలనా, విద్యాశాఖామంత్రి శ్రీగోపాలరావు ఎల్లోబోట్టు

అస్వస్థతవలన తన మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనను రద్దుచేసుకొన్నారు.

మే డే సెలవు తీర్మానానికి ఓటు

మద్రాసు అసెంబ్లీలో కమ్యూనిస్టు తత్వంపై తీవ్ర విమర్శ

మద్రాసు, ఫిబ్రవరి 17

ప్రతియేడాది మే దినోత్సవము (మే 1 వ తేదీ) సెలవుదినంగా ప్రకటించాలని నేడు మద్రాసు అసెంబ్లీలో కమ్యూనిస్టుసభ్యుడు ఎస్. రామలింగం ప్రతిపాదించిన అనధికారబిల్లును సభ్యులుత్రోసిపుచ్చారు.

ప్రభుత్వపక్షాన సభానాయకుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం బిల్లును వ్యతిరేకిస్తూ మే డే సెలవుగా ప్రకటించడంలో పాశ్చాత్యదేశాలను అనుకరించితే ఒనగూడేలాభం ఏమీలేదనీ జనదేశపు సెలవుదినాలను మనం అనుసరిస్తేతుంచిదనీ అయితే వర్గపోరాట సిద్ధాంతమే మనకు విదేశీయమైనదనీ అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇలా వివరించారు:

"కార్మికులపట్ల చేద సాదల పట్ల సానుభూతి లేకపోవడంవల్ల యీ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు భావించరాదు. మే డే కార్మికుల స్వాతంత్ర్యోద్యమానికి సంబంధించినది. కాని మనకు స్వాతంత్ర్యమంటే కార్మిక స్వాతంత్ర్యమేకాదు యావజ్జాతి స్వాతంత్ర్యం- కార్మికస్వాతంత్ర్యం పోలీవర్గకలహం మనదేశానికి చెందిన అభిప్రాయంకాదు; విదేశీయమైనది. మనం గాంధేయవిధానాన్ని అనుసరించుచూ- అందువల్ల వర్గకలహం నూదకపుయిన యీబిల్లును తిరస్కరిస్తున్నాను. ఈబిల్లు మొత్తం కార్మిక ప్రజలందరి బలమూ కలిగినబిల్లుకాదు. మన విధానాలుమనకుండాలి. ఇక్కడి వ్యవహారాల్లో ఇతరదేశాలను అనుకరించడం పనికిరాదు. కార్మిక ప్రాధాన్యాన్ని తెలిపేసెలవులు మనకు కొన్ని ఉన్నాయి. కానికమ్యూనిస్టులు రష్యాలో అనుసరించబడిందే కావాలని పట్టుదల పడ్డారు. ఇతర దేశాల్లోని విధానము మనమనుసరించాలని ఎక్కడా లేదు. గాంధీజీ చూపి పోయిన త్రోవన మనం నడుద్దాం. జనవరి 30 వ తేదీ సర్వోదయ దినాన్ని కార్మికదినంగా మనం పరిగణిద్దాం. కాని యీ దృక్పథం కమ్యూనిస్టులకు నచ్చేది కాదు."

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగానంతరం తీర్మానం త్రోసిపుచ్చబడింది.

పండిట్ రవిశంకర్ నేటి రాత్రి

పండిట్ రవిశంకర్ నేటి రాత్రి 9-35 గంటలకు హైదరాబాద్ రేడియోనుండి సితార్ వాద్య సంగీతాన్ని ప్రచారం చేస్తారు. ఆయన ఆదివారం ఫిబ్రవరి 20వ తేదీ ఉదయం 8 గంటలకు మరలసాయంత్రం 5-30 గంటలకు కూడ తన కార్యక్రమాన్ని బ్రాడ్‌కాస్టు చేస్తారు.

ముస్లింలచే గోవధ నిషేధం

చండీఘడ్, ఫిబ్ర 17

గుర్గాంవ్ జిల్లా నాగినాలో రి వేలమంది ముస్లిం లు సమావేశమై గోవధను ఇకనుండి జరుపరాదని కంకణం ధరించారు. (యు. పి. ఐ)

ఎల్క్ట్రిక్ షాకుకు కార్మికుని మరణం

దర్యాప్తు జరిపించాలని కార్మిక సంఘ విజ్ఞప్తి

సికింద్రాబాద్, ఫిబ్ర 17

ఎల్క్ట్రిసిటీశాఖ మెయిన్స్ (అత్యవసర విభాగం)లో పనిచేస్తున్న వి. కపూర్ అనే వుజ్జార్ 6600 వోల్టుల కరెంటుగల లైనులో ఎల్. ఎం. జి. ఫ్యూజులు అమర్చుచుండగా తుల్కాజిగిరివద్ద ఫిబ్రవరి 13వ తేదీ సాయింత్రం 6 గంటలకు ఎలక్ట్రిసిటీ పాకు తగిలి చనిపోయాడు.

హయిద్రాబాద్ రాష్ట్ర ఎల్క్ట్రిసిటీశాఖ కార్మికసంఘం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని ప్రకటిస్తూ ఈ విషయంలో నిష్పాక్షికమైనదర్యాప్తు జరగాలని ఈ బీదకార్మికుని ప్రాణం తీయడానికి కారకులైన వారిని వెలుగులోనికి తేవాలని పేర్కొన్నది. కార్మికుల ప్రాణాల్ని రక్షించడానికి తగు రక్షక శౌకర్యాలు ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్లలో ప్రవేశపెట్టి అందలి లోపాల్ని లోలగించాలని ఆ పకటనకోరుతున్నది.

పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి

డా॥ జి. ఎస్. మేల్కోటే 20 వ తేదీన విహారాటు చేసుకొన్న కర్నూలు కార్యక్రమాన్ని అనివార్య కారణాల వలన రద్దు చేసుకొన్నారు.

సాంఘిక సేవల శాఖ ఉపమంత్రి శ్రీ శంకరదేవ్ ఫిబ్రవరి 20వ తేదీన బయలుదేరి గుల్బర్గా జిల్లా పర్యటనకు వెడుతారు. ఆ మరునాడే ఆయన తిరిగి హైదరాబాద్‌కు వస్తారు.

రష్యా ఫుట్ బాల్ జట్టు

రష్యా ఫుట్ బాల్ జట్టు ఫిబ్రవరి 22వ తేదీన హైదరాబాద్‌కు వస్తున్నది. ఫిబ్రవరి 23వ తేదీన హైదరాబాద్ రాష్ట్ర 11 తోను, ఫిబ్రవరి 24 న ఇండియా 11 తోను రెండు ప్రదర్శన ఆటలు ఆడుతుంది. ఫతేమైదాన్‌లో జరిగే ఈ ప్రదర్శన పోటీలకు ప్రవేశం టికెట్లద్వారా జరుపుతుంది.

ఎస్. బి. రాం

బ్యాంకర్లు, కంట్రాక్టర్లు, వస్త్రపు టోకు వ్యాపారస్తులు

హెడ్ ఆఫీసు:-
4. మోతి అంతస్థు
రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్ (ద).

బ్రాంచి:-
రాందయాళ్ సేడ్మల్
వస్త్రపు టోకువ్యాపారస్తులు,
పాగాకుబజారు,
సికింద్రాబాదు(ద).

12 ఫిబ్రవరి 1955 నాడు కార్యాలయాలు తెరచి వ్యాపారము ప్రారంభించిరి
కస్టమర్లు, అభిమానులు గమనింప ప్రార్థన.

బ్యాంకింగు, ఇతర వివరములకు అడగండి.

A.A.

కమ్యూనిస్టుపార్టీనుండి 118 మంది రాజీనామా

పర్కాల రైతుసంఘంవారంతా పి. ఎస్. పి. లో చేరిక

హయిద్రాబాద్, ఫిబ్ర 17

కర్కాల రైతుసంఘంనుండి (కమ్యూనిస్టుపార్టీ అధీనంలో నడిచేసంస్థ) 118 మంది సభ్యులు ఒక్కుమ్మడిగా పార్టీనుండి రాజీనామా ఇచ్చి ప్రజా సోషలిస్టు పార్టీలో చేరినట్లు పి. ఎస్. పి. కేంద్రకార్యాలయంనుండి తెలుస్తున్నది.

(ఎ. ఎన్. ఎస్)

శ్రీ జె. వి. నరసింగరావుగారు

పార్లమెంటు సభ్యులతో చర్చలు

హైదరాబాద్ ఫిబ్ 17

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జే.వి. నరసింగరావు గారు నేడు గాంధీభవనంలో హైదరాబాద్‌కు చెందిన తొమ్మిదిమంది పార్లమెంటు సభ్యుల్ని కలసి వారితో సంస్థ నిర్మాణ, పార్లమెంటరీ వ్యవహారాలను చర్చించారు.

తమ తమ నియోజక వర్గాలలో తరచుగా పర్యటిస్తూ ఆ ప్రాంతాలకు ప్రత్యేకమైన సమస్యలపై నివేదికలు సమర్పించాలని కోరారు.

శ్రీ నరసింగరావుగారు నేటి ఉదయం బయలుదేరి సిరిసిల్లకు వెళ్ళారు. తిరిగి రేపు హైద్రాబాద్‌కు వస్తారు.

కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఘర్షణ

విజయవాడ, ఫిబ్ 17

గత సోమవారం సాయంత్రం నందిగామ నియోజకవర్గంలోని జగ్గయ్యపేటలో కాంగ్రెస్ మరియు కమ్యూనిస్టు కార్యకర్తలమధ్య జరిగిన ఘర్షణలో పదముగ్గురు గాయపడినారు. వీరిలో 11 కాంగ్రెస్ వారాలు, ఇద్దరు కమ్యూనిస్టులు. ఈ సందర్భంలో పన్నెండుమందిని పోలీసులు అరెస్టు చేసినారు. పరిస్థితులు ప్రశాంత పడు వరకు జగ్గయ్యపేటలో నిషేధపు ఉత్తర్వు అమలు జరుపబడినది. కృష్ణాజిల్లాలోని మరికొన్ని ప్రాంతములందు కాంగ్రెస్ కమ్యూనిస్టులమధ్య ఇట్టిసంఘటన లేమీ జరిగినటుల వార్తలు వచ్చినవి.

సెంట్రల్ రైల్వే

పోయిన రైల్వే డాక్యుమెంట్లు

ఈ క్రింద పేర్కొనబడిన ఆయా స్టేషన్లకు సంబంధించిన రైల్వే డాక్యుమెంట్లు పోయినవి, కనబడుటలేదు. వీటిని ఎవరుగాని మోసగించి ఉపయోగించి [illegible] పాల్పడి వుండవచ్చును. (1) నరసా: లోకల్ లగేజ్ టికెట్ బుక్ నం. 5788. టిక్లికేట్‌లో ఫోలియో నం. 25 కు చెందిన అన్ని ఫాయిల్సు: (2) కుర్లాండ్: లోకల్ హార్సుబోగీ, డాగ్ టికెట్ బుక్ నం. 684. టిక్లికేట్‌లో ఫోలియో నం. 150 కు చెందిన అన్ని ఫాయిల్సు (3) బీనా: లోకల్ లగేజ్ టికెట్ బుక్ నం. 335, ఫోలియో నం. 41 కు చెందిన గార్డు ఫాయిల్, ఫోలియో నం. 59 కి చెందిన గార్డు, ఓనర్ ఫాయిల్స్, ఫోలియో నం 62 కు చెందిన రికార్డు ఫాయిల్. (4) కోపల్‌గావ్: (ఎ రిజర్వుడ్ ఎకామిడేషన్ లోకల్ స్పెషల్ టికెట్ బుక్ నం. 5220, ఫోలియో నం. 21 కి చెందిన ఓనర్స్ ఫాయిల్. (బి) లోకల్ పెయిడ్, పార్సెల్ రెసిట్ బుక్ నం. 8442, టిక్లికేట్‌లో ఫోలియో నం 65 కు చెందిన అన్ని ఫాయిల్సు. (5) కాగర్: లోకల్ లగేజ్ టికెట్ బుక్ నం. 7932, ఫోలియో నంబర్లు 98 నుండి 100 వరకు టిక్లికేట్లలో అన్ని ఫాయిల్స్. (6) బుద్ని: లోకల్ ఎక్స్‌ప్రెస్ ఫ్రేట్ రసీదు బుక్ నం. 1005, ఫోలియో నంబర్లు 43, 48 కి చెందిన అన్ని ఫాయిల్సు. (7) గ్వాలియర్: లోకల్ లగేజ్ టికెట్ బుక్ నం. 4098, ఫోలియో నం. 100 కు చెందిన ఓనర్ గార్డు ఫాయిల్స్. (8) కాస్బే-సుకనే: ఫారెన్ 'పెయిడ్' పార్సెల్ రెసిట్ బుక్ నం. 2032, ఫోలియో 22 కు చెందిన రసీదు ఫాయిల్. (9) బంధా: లోకల్ 'పెయిడ్' పార్సెల్ రెసిట్ బుక్ నం. 1214, ఫోలియో నంబర్లు 99, 100 ల రికార్డు ఫాయిల్. (10) ఖుర్జాత్: లోకల్ స్పెషల్ టికెట్ బుక్ నం. 5873; ఫోలియో నం. 33 కు చెందిన ఓనర్స్ ఫాయిల్. (11) నిజామాబాద్: ఫారెన్ లగేజ్ టికెట్ బుక్ నం. 469, టిక్లికేట్‌లో ఫోలియో 100 కు చెందిన అన్ని ఫాయిల్స్. (12) ఫోల్పూర్: మెడికల్ అధారిటీ బుక్ నం. 2077 ఫోలియో నం. 1 కి చెందిన అన్ని ఫాయిల్సు. (13) కుల్పహార్: ట్రావెలింగ్ అధారిటీ, డూప్లికేట్‌లో ఫోలియో నంబర్లు 68, 73, 77, 79, 81, 84. 86, 88 ల అన్ని ఫాయిల్సు. (14) వాడిబందర్: లోకల్ గుడ్స్ ఇన్‌వాయిస్ 'టుపే' బుక్ నం. 5450, రైల్వే రసీదు ఫాయిల్స్ ఆఫ్ ఫోలియో నంబర్లు 36, 54. బుక్ నం. 1055, ఫోలియో నం. 8 కి చెందిన ఇన్‌వాయిస్, రైల్వే రసీదు రికార్డు ఫాయిల్సు.

గోలకొండపత్రిక

జయ సం॥ మాఘ బు॥ ౧౧ శుక్రవారము

సాంఘిక, ఆర్థిక అసమానత్వాలు

నేడు సంఘాల సంఖ్య ఏవిధంగా పెరిగిపోతున్నదో అదే విధంగా వారాలసంఖ్యగూడా పెరిగిపోతున్నది. నిర్మాణాత్మకంగాచేసే పనికన్నా ప్రచారస్థాయి అధికంగా ఉన్నది. ఈ రోజుల్లో సంఘాలు సంస్థల రూపంలో సఘటితంకాని వృత్తులూ, వర్గాలూ అంటూలేవు. కులమత తత్వాలను బోధించేవాటి సంఖ్యగూడా అధికంగానే ఉన్నది. వీటి సమస్యలు, కోర్కెలు ఆకాశంలోని నక్షత్రాలలా అసంఖ్యాకంగా పెరిగిపోతున్నవి. ఇవి ఒకటొకటి పరిష్కరింపబడకముందే, వాంఛితాలు తీర్చబడకముందే కుప్పతిప్పలుగా వృద్ధిచెందుతున్నవి. సమ్మెలు, పని మానివేతలు వృద్ధి చెందుచు సామరస్యం నశిస్తున్నది.

గాంధీజయంతి వారం, చేనేతవారం మొదలగు వారాల వలె హైద్రాబాద్‌లో ఇటీవల ఆర్. టి. డి. వారు సౌజన్య వారాన్ని జరిపారు. గత 14 వ తేదీనుండి వెనుకబడిన వర్గాల వారమంటూ ఒకటి జరుపబడుతున్నది. త్వరలోనే అవినీతి నిర్మూలనవారం, యజమానులు కార్మికుల మధ్య సామరస్యానికై ఇంకొకవారం ఇట్టివే వెక్కువారాలు బయలుదేరగలవు. తమసమస్యలను, కోర్కెలను ప్రజలదృష్టికి తెచ్చుటకు జరుపబడే ఇట్టి ప్రదర్శనల వారములవల్ల ఫలితము ఎంతగా ఉండగలదో వీటిని జరుపువారికే అనుభవరూపంలోకి రాగలదు. ప్రేక్షకులకు లభించేది చతుఃప్రీతి మాత్రమే.

సంఘమందు వెనుకబడినతరగతులని చెప్పబడేవారిలో నేడు అధికముగా జాగృతి కాన్పిస్తున్నది. రాజ్యాంగము వీరి అభివృద్ధికై రాజ్యాంగములో కొన్ని ప్రత్యేక రక్షణల కల్పించినది. కేంద్రప్రభుత్వము ఇట్టి వర్గాల పరిస్థితుల విచారణకై ప్రత్యేక కమిషను నియమించి నివేదికను సిద్ధంచేయిస్తున్నది. వెనుకబడినవర్గాల పట్టికలు సిద్ధంచేయబడి ఇట్టి వర్గాల విద్యార్థులకు విద్యావిషయక స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడుతున్నవి. హరిజనుల సమున్నతికను అస్పృశ్యతా నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా ప్రోత్సాహాన్నిస్తున్నవి. ప్రభుత్వ ఉద్యోగాల విషయంలోగూడా ప్రత్యేక రక్షణలు వారికి కలవు. ఇంతా జరుగుతున్నప్పటికీ ఇంకా చేయవలసినది చాలానే కలదు.

మనం ఉద్దేశిస్తున్న శ్రేయోరాజ్యంలో ఆర్థిక, సాంఘిక అసమానత్వాలకు తావులేదు. ప్రభుత్వం ఈ అసమానత్వాల నిర్మూలనకు శాసనరీత్యా ఇతర విధములా తగు చర్యలు తీసుకొంటున్నది. సోషలిస్టు ప్రాతిపదికపై సమాజ నిర్మాణమే తన ధ్యేయమని కాంగ్రెస్ లక్ష్యం స్పష్టీకరింపబడటంతో భవిష్యత్ వ్యవస్థనుగూర్చి అనుమానాలకు, సందేహాలకు తావులేదని భావింపవలెను. ఉత్పత్తిని హెచ్చించడం ఉద్యోగావకాశాల సంపాదింపచేయడమే మన లక్ష్యంగా పురోగమించవలెను. దున్నేవానికే భూమి లభించేలా అమలు పరచబడుతున్న భూసంస్కరణలు, పారిశ్రామిక అభివృద్ధికై వేయబడుతున్న పథకములు గ్రామీణ ఆర్థిక పరిస్థితుల అభివృద్ధి పరచుటకు ఉద్దేశింపబడిన కుటీర, గ్రామ పరిశ్రమల విస్తృత స్కీములు వర్తమానంకంటె ముందుకాలం ఉజ్జ్వలంగా ఉండగలవనే ఆశల సృష్టిస్తున్నవి.

ఇటీవలగా వెనుకబడిన తరగతుల సంఘం దళితజాతి సంఘముల కార్యకలాపాలు ప్రాచుర్యానికి వస్తున్నవి. హరిజనులలో దళితజాతిసంఘం తగు చైతన్యాన్ని కలిగిస్తూ రాష్ట్రపు అన్ని ప్రాంతములలో తన శాఖల ఏర్పరుస్తున్నది. కాంగ్రెస్ సంస్థవల్ల ఈ సంస్థ తన విశ్వాసాన్ని కనబరుస్తూ దానికి అనుబంధంగా పని చేయుచున్నది. నేడు సవర్ణులని చెప్పువారిలో అస్పృశ్యతను తదితర సాంఘిక మూఢాచారములను పాటించువారు చాలా అరుదు. అట్టి మూఢాచారముల పాటించువారే వాస్తవముగా ఈకాలములో అస్పృశ్యులుగా చెప్పవలెను. హరిజనులపట్ల సంఘమందు పూర్వదృక్పథము చాలావరకు మారినదని చెప్పుటకు ఎన్నియో ఉదాహరణల పేర్కొనవచ్చును.

హరిజనులకు ప్రభుత్వం బంచరాయి, పొరంబోకు మొదలగు భూముల ఇచ్చుట గృహవసతి సౌకర్యముల కల్పించుటకు పూనుకొనుటద్వారా వీరి ఉద్ధరణకు మరొక అడుగు ముందుకు వేసినది. వీరు మరియు ఇతర వెనుకబడిన వర్గముల సమస్యల పరిశీలనకు లోడ్పడుటకు సాంఘికసేవా శాఖయను ప్రత్యేక శాఖ మన రాష్ట్రమునకలదు. దేవాలయ ప్రవేశము, సహపంక్తి భోజనము నేడు మారిన వాతావరణములో ఒక సమస్యలుకావు. ఈ తెగల ఆర్థికపరిస్థితులు బాగుపరచబడవలెనే కాని సహపంక్తిందువల్లను, దేవాలయప్రవేశము వల్లను వీరికి ఒరిగే ప్రయోజనములు ఏమీలేవు. ఇట్టివాటికై జరిపే వ్యయములో కొన్ని హరిజన కుటుంబముల ఆర్థిక సమస్యల తీర్చవచ్చును.

సంఘమునందు వాస్తవముగా కొన్నివర్గాలు పూర్తిగ అధోగతిలో, ఆర్థిక దుస్థితిలో ఉన్నవని మరికొన్ని ఉచ్చస్థితిలో ఉన్నవని తలచుట సరిగాదు. కొన్ని కొన్నిటియందు ఎక్కువ కుటుంబములు ఆర్థిక,సాంఘికదుస్థితిలో ఉండవచ్చును. మనది మతపాక్షిక రహితమైన రాజ్యాంగము. కుల, మత, వర్గ వివక్షతలను పాటింపక వీటిని నిర్మూలింపవలచే ప్రభుత్వము వీటి ప్రాతిపదికపై కాకకుటుంబ ప్రాతిపదికపైననే ఆర్థిక పరిస్థితులవిచారించి వాటి కొనుగోలుశక్తి పెరుగుదలకు జీవనపరిస్థితుల బాగుచేయుటకు పూనుకొనుట నముచితము కాగలదు. లేనిచో ప్రభుత్వమే ఇట్టి వివక్షతలు కొనసాగుటకు తోడ్పడినది కాగలదు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా దోపిడి కేసు

తాము నిర్దోషులమని ముద్దాయిల వాదం

హయిద్రాబాద్, ఫిబ్ 17

బ్యాంక్ ఆఫ్ ఇండియా దోపిడి కేసులో ముద్దాయిలైన గాడ్‌బోల్ మరియు భట్టాచార్య నేడు హయిద్రాబాద్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ సి. మురహరిరావుగారి ముందు సాక్ష్యమిస్తూ తాము నిర్దోషులమని వాదించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఈ ముద్దాయిలు ఇరువురు, పరారీఅయిన మరో యిరువురితోకలసి బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 1954 నవంబరు 2వ తేదీన రు. 10,000 దోపిడిచేశారు.

ముద్దాయి గాడ్‌బోల్ తన ప్రకటనలో తన అసలుపేరు చామోదర్ రావు చందర్‌గోల్ అని తనకు గాడ్‌బోల్ అనే తప్పుపేరు యివ్వబడిందని అన్నాడు. జబ్బుతోనున్న తన తల్లికి అత్యుద్రాకలిగించేటట్లు అక్రమంగాతనను అరెస్టుచేయడం జరిగిందన్నాడు. ఈ దోపిడి జరిగినరోజున తాను హయిద్రాబాద్‌లో లేనని పూనాలో ఉన్నానని అతడన్నాడు. ఈ దోపిడి విషయాన్ని వార్తా పత్రికలలోనే అతడుచూశాడు. పూనాలోని తన యింటికి భట్టాచార్య వచ్చి బంగారం కొనడానికి గాను 10000 నోటును మార్చాలనుకొంటున్నానని అన్నాడు. అతనితో కాటు శాసనగల పాపుకు వెళ్ళానని అక్కడ బంగారం కొన్నతరువాత వెయ్యి రూపాయిల కాగితం యివ్వడం జరిగిందనిఅన్నాడు. పాపుకీ వరుమిగిలిన మొత్తాన్ని తిరిగి భట్టాచార్యకు యిచ్చివేశారు. తాను మరో ఐదు తులాల బంగారం కొనాలని భట్టాచార్య తనకు చెప్పాడు. ఈ లోగా వారు ఒకహోటలులో చాయ్ త్రాగి అక్కడకు దగ్గరగానున్న పూనా బ్యాంక్‌లో మరో వెయ్యిరూపాయిల నోటును మార్చగోరారు. ఆ నోటుకు కేషియర్‌కు యిచ్చినప్పుడు అతడు అకౌంటెంటు దగ్గరకు వెళ్ళాడు. వారు వెంటనే పైకూర్చున్నారు. ఇంతలో బ్యాంకులోపలనున్న అకౌంటెంటు వారినిపిలిచి ఈ నోటు దొంగిలించబడిన దనిచెప్పాడు. అప్పుడు పోలీసులుపిలువబడినారు. ఆ ప్రదేశంలో కొందరు వ్యక్తులు ప్రోగువడినారుకూడ. తాము పారిపోతుండగా ప్రజలు పట్టుకొన్న విషయం సరికాదనివారన్నారు. పోలీసులు వచ్చినతరువాత ఈ వెయ్యిరూపాయిలనోటు తమకెట్లు దొరికినదన్నారు. పోలీసులు వారిని తనిఖీ చేశారుకూడ. ఈ విషయమై ప్రాసిక్యూషన్ సాక్షి సాక్ష్యం తప్పుఅని అతడన్నాడు.

తాను ఆసుపత్రిలో ఉంటిన్ని, ఇన్‌టెర్‌టేనింగ్ ఆఫీసర్ శ్రీమూర్తి తన దగ్గరకువచ్చి తనతోకారులో రావలసిందిగాకోరినాడనిఅతడన్నాడు. అతడు పోలీసులకరుణాకటాక్షాలలో ఉండటం వలన ఎదురుచెప్పలేదు. ఒక టాక్సీలో తనను నికింద్రాబాద్ తీసుకొని వచ్చారని, అక్కడ ప్రాసిక్యూషన్ సాక్షి హనుమంతరావు తనను కలిశాడని అన్నాడు. హనుమంతరావువద్ద కోర్టులో చూపిన నంచివంటిదేశింది. అది చూసి తలతిరగడంవలన తనను తిరిగి ఆసుపత్రి తీసుకొని వెళ్ళవలసిందని, లేకుంటే కారులో నిద్రించే అవకాశం కల్పించవలసిందని అతడు మూర్తిని కోరాడు. కొంతసేపయిన తరువాత కొన్ని పత్రాలపై సంతకం చేయమని మూర్తి అడిగాడు. దీపావళిరోజున హైద్రాబాద్ వచ్చి తనసోదరినిచూసి 1954 అక్టోబర్ 31వ తేదీన పూనాకు బయలుదేరి వెళ్ళిపోయానని అతడన్నాడు. తాను హైద్రాబాద్‌లో ఉండగా భట్టాచార్యను కలిశానన్నాడు.

తాను గౌరవ కుటుంబానికి చెందినవాడినని తాను దోపిడిలాటి నేరంలో చిక్కుకోవడం ఆలోచనా రహితమైనదని అన్నాడు. తాను రేడియో ఇంజనీరుఅని పాంశేరిక శిక్షణకుఇంగ్లాండు వెళ్ళి కాప్టెన్ హోదాలో కాశ్మీర్ మిలిటరీలో పనిచేశానని, సైన్యంలో తన శీలాన్ని అధికారులు ప్రశంసించారని అన్నాడు.

భట్టాచార్యతన ప్రకటనలో జి. వి. ఆర్. రావుకు అనే వానిచే తనకు వెయ్యిరూపాయిల నోట్లు యివ్వబడినవని, అని దోపిడిఆస్తిఅని తనకు తెలియదని అన్నాడు. వార్తా పత్రికలలో చూసేవరకూ బ్యాంక్ దోపిడి విషయం తనకు తెలియదన్నాడు. పూనా బ్యాంక్‌నుండి పారిపోలేదన్నాడు.

గోవింద నారాయణ హరిదాస్ అనే ప్లీడర్ ముద్దాయిల తరఫున సాక్ష్యమిస్తూ 1954 అక్టోబరు 31న గాడ్‌బోల్ రిక్షాలో అక్టోబరు 22న హయిద్రాబాద్ వచ్చాడని అన్నాడు.

కేసు విచారణ జరుగుచున్నది.

కాంగ్రెసుపట్ల ప్రజల సమధిక ఉత్సాహం

కాంగ్రెస్ ఆశయ స్పష్టీకరణ తర్వాత కానవస్తున్నదని శ్రీ ఢేబర్ ప్రకటన

కలకత్తా, ఫిబ్ 17

అవడి మహానగరలో కాంగ్రెస్ ధ్యేయం స్పష్టీకరింపబడిన తర్వాత ప్రజలలో ఉత్సాహం ఆశాభావం ఇనుమడించినదని ఈ అవకాశాన్ని కాంగ్రెస్‌వాదులు వినియోగించుకొనవలసి ఉన్నదని కాంగ్రెస్ అధ్యక్షులు యు.ఎన్. ఢేబర్ ఇక్కడ ప్రకటించారు.

శ్రీ ఢేబర్ సోషలిస్టు సమాజ నిర్మాణానికై కాంగ్రెస్‌వాదులు ఈ ప్రజాఉత్సాహాన్ని ఉపయోగించుకొని సంస్థను దేశాన్ని సంఘటితపరచుకొనవలెనని కోరారు.

శ్రీ ఢేబర్ ఉత్తర ప్రదేశ్‌నుండి ఇక్కడికి వచ్చారు. రాగానే పత్రికా ప్రతినిధులతో మాట్లాడారు. తిరువాన్కూర్ కొచ్చిన్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని గూర్చి అక్కడ మైనారిటీపార్టీ అధికారంలో ఉండటంవల్లగల అస్థిమితత్వం ఈ విధంగా దూరమైనదని ఇది మంచి పరిణామమేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోనికి రావడానికై తన ఆదర్శాలను విడనాడుతున్న వాదనను ఖండించారు. టి.టి.ఎన్.సి. పన్నెండుమంది సభ్యులు కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీలో నిర్నిబంధంగా చేరారు, టి.టి.ఎన్.సి. కాంగ్రెస్‌లో ఎప్పుడు చేరేది ఇంకా నిర్ధారణ కాలేదని ఇది తేల్చబడేవలసి ఉన్నదని అన్నారువీరు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఢేబర్ ఆంధ్ర ఎన్నికల ప్రచారంలో తాను నియంత్రిత్వమునుకోరే కమ్యూనిజంతో ప్రజాస్వామ్యం ఏ విధంగా సమాదేవనాన్ని గడుపగలదో వివరించానని అన్నారు. కాంగ్రెస్ ఆంధ్ర ఎన్నికలలో గెలిచే అవకాశం కలదని అక్కడి ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా ఉండగలవని అన్నారు.

ఢేబర్ అస్సాంకు పదిరోజుల పర్యటనకై వెళ్ళుతున్నారు. అక్కడ తేజ్‌పూర్‌లో అస్సాం రాజకీయ మహాసభను ప్రారంభింపగలరు.

యు-పి-ఐ-

బర్మా ఇండోచైనాలలో డలస్ పర్యటన

బాంగ్ కాంగ్ సమావేశానంతరం

వాషింగ్‌టన్, ఫిబ్ 17

అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లస్ బ్యాంకాంగ్, బర్మా, కంబోడియా, లావోస్, వియత్‌నాంలలో పర్యటనకు వెడుతారని విదేశాంగశాఖ అధికారికంగా ప్రకటించింది.

'సీటో' తాలూకు 8దేశాలు బ్యాంకాంగ్‌లో ఫిబ్రవరి 23వ తేదీన సమావేశమౌతున్నాయి

డల్లస్ ఫిబ్రవరి 26న రంగూన్ వెళ్ళి 27న లావోస్ 28న కాంబోడియా: మే 1న దక్షిణవియత్నాంలో పర్యటిస్తారు.

డల్లస్ అక్కడనుండి విమానంలో మనిల్లా వెళ్ళి అమెరికా రాయబారితో సమావేశమై మార్చి 5న అమెరికా తిరిగి చేరుకొంటారు.

బర్మా ప్రభుత్వం కంబోడియా, లావోసు, వియత్‌నాం ప్రభుత్వాలు పంపించిన ఆహ్వానాలను డల్లస్ ఆమోదించారు.

జనవనార గోదాములో అగ్ని ప్రమాదం

కలకత్తా, ఫిబ్ 17

నిన్న సాయంత్రంకలకాలాలోనిగార్ శ్రీ జ్యూట్‌మిల్లు గోదాములో నిన్న సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగినది.

ఈ మంటలను ఆదుపులోనికి తెచ్చుటకు నాలుగు అగ్నినిర్వాపకఇంజన్లుపని చేసినవి. ఈ గోదాములో జనవనార బేళ్ళు చాలాకలవు. వీటిలో చాలా భాగమునష్టమైనవి. ఈ అగ్ని ప్రమాదంవల్ల కలిగిననష్టము అధికమేనని చెప్పబడుచున్నది. [యు-పి-ఐ]

తూర్పు ఆఫ్రికాకు భర్తల 'ఎగుమతి'

అహ్మదాబాద్, ఫిబ్ 17

తూర్పు ఆఫ్రికాలోనికి ఎక్కువగా పెండ్లి కుమారుల ఎగుమతి జరగడంవలన మధ్య గుజరాత్‌లోయోగ్యులై వరుల కొరత ఏర్పడింది.

గత 5 మాసాలలో కెన్యా, ఉగండా, టంగనియాకాలలోని యోగ్యులైన భారతీయ బాలికలతో 3600 మంది గుజరాత్ బాలురకు వివాహాలు జరిగినవి. దీనితో యిక్కడి వివాహ వయస్సుగల బాలికల తలిదండ్రులకు తలనొప్పి పుడుతున్నది.

బ్రిటిష్ తూర్పు ఆఫ్రికాలోని భారతీయ బాలికలకు భర్తలుగా ఉండడానికి యువకుల 'ఎగుమతి'పై నియమాలు విధించే కొత్త విధానం దృష్ట్యా ఈ 'ఎగుమతి' మరింత పెరిగింది.

తూర్పు ఆఫ్రికాలోని బాలికల తలిదండ్రులు ముహూర్తం అమావాస్య అనే పట్టింపు లేకుండా తొందరగా తమవివాహాలను జరిపించడానికి ఆతృత పడుతున్నారు.

మునిసిపల్, పంచాయితీల ఎన్నికలు

వాయిదా పడలేదని మంత్రి ఎక్బాటే

హైదరాబాద్, ఫిబ్రవరి 17

నగర మునిసిపాలిటీలు, పట్టణ కమిటీలు, గ్రామ పంచాయితీల ఎన్నికలేవీ వాయిదా పడలేదని స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బాటే చెప్పారు. ఆయా గడువులు పూర్తిఅయిన తరువాత ఆ సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. అదే విధంగా కాళీపడిన స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. శాసనసభ ముందున్న నూతన బిల్లు దీనిని మార్చదని ఆయన అన్నారు.

హైద్రాబాద్, సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ విషయమై విశాల హైద్రాబాద్‌ను విస్తరించి నియోజక వర్గాలను మార్చుటద్దేశించిన అసెంబ్లీముందున్న బిల్లు దృష్ట్యా ఎన్నికల వాయిదా జరిగిందని మంత్రి అన్నారు. బిల్లు ఆమోదింపబడటం లేక ఒక సంవత్సర కాలంలో ఏదిముందయితే అప్పుడు ఉభయ కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతాయని మంత్రి అన్నారు.

(యు.పి.ఐ.)

ఎక్కువ ఉత్పత్తి అధిక ఉద్యోగాలు

ఈ లక్ష్యాలతో పారిశ్రామికాభ్యుదయం సాధింపబడగలదని శ్రీ కె. సి. రెడ్డి

బొంబాయి, ఫిబ్రవరి 17

ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఎక్కువఉత్పత్తిని సాధించుటకు పారిశ్రామిక రంగములో నాలుగు విధముల ఉద్యమాన్ని ప్రారంభింపవలెనని కేంద్ర ఉత్పత్తిమంత్రి కె. సి. రెడ్డి ఇక్కడ వివరించాడు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వచ్చే ఐదు సంవత్సరాలలో పారిశ్రామిక అభివృద్ధికి పెద్ద పరిశ్రమల విస్తరణటకు మనశక్తులు కేంద్రీకరింపబడగలవని అన్నారు: పెద్దపరిశ్రమలు మాత్రమే దేశనిరుద్యోగాన్ని తీర్చలేవు దేశమంతటా మధ్యరకం మరియు చిన్నరకం పరిశ్రమలనువిస్తరించవలెను. ఈచిన్న పరిశ్రమలను ఎక్కువగా అభివృద్ధి పరచినచే తక్కువ ఉద్యోగం ఉన్నవారికి పూర్తిఉద్యోగం దొరకడం ఉద్యోగ అవకాశాలు విస్తృతమవడం సాధ్యం. ఇవి గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి ఎక్కువ తోడ్పడుతవి." అని తెలిపారు.

ఇంకా శ్రీ కె. సి. రెడ్డి కోర్ పేలాలో జర్మన్‌లు నిర్మించే ఉక్కు కర్మాగారం మొదలు అర్ధమిలియన్ టన్నుల ఉక్కునుఉత్పత్తి చేయుటకు ఉద్దేశింపబడినా యిప్పుడు దీనిఉత్పత్తి శక్తి ఒక మిలియన్ టన్నుల వరకు పెంచుటకు ఉద్దేశింపబడినదని ఈ ప్రాజక్టు నిర్మాణములో ఎట్టి ఆలస్యము జరుగబోదని తెలిపారు.

మధ్య ప్రదేశ్‌లో రక్షణ నిపుణులు నిర్మింపనోయే కర్మాగారము గూడ ఒక మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగలదు. బిహార్ లేక పశ్చిమ బెంగాల్‌లో ఇంకొక ఉక్కుకర్మాగారము నిర్మింపబడుతుంది. దీనిఉత్పత్తి శక్తికూడా ఒక మిలియన్ టన్నులు ఉంటుంది. బ్రిటిష్‌వారు నిర్మింపదలచే ఉక్కు కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించాలో ఇంకా నిర్ణయం జరుగలేదు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో దేశపు ఉక్కుఉత్పత్తిశక్తి ఆరు మిలియన్‌ల టన్నులకు హెచ్చింపబడుతుంది. మూడవ పంచవర్ష ప్రణాళిక వరకు ఈ ఉత్పత్తి పది మిలియన్‌ల వరకు పెంచబడుతుంది. కాకాంగుపనీ వారుగూడా 1957- 58 వరకు తమ ఉక్కు ఉత్పత్తిశక్తిని 1.3 మిలియన్ టన్నులకు పెంచుటకు ఉద్దేశించి ఉన్నారు.

(యు-పి-ఐ-)

భాష, సంస్కృతుల అభివృద్ధికి ప్రత్యేక రాష్ట్రావశ్యకత

సంయుక్త కర్ణాటకాన్ని కోరుతూ మైసూరుకు బొంబాయి కన్నడిగుల విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్ 17

బొంబాయి శాసనసభలోని కర్ణాటక ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు కన్నడ భాష సంస్కృతి తమరీతిని అభివృద్ధి పొందడానికి కన్నడ సరిహద్దులను కాపాడుకోడానికి, కర్ణాటకం నుంచి వేరుపడిన ప్రాంతాలను ఏకీకృతం చేయడానికి ప్రత్యేక కన్నడరాష్ట్రం అవసరమని కోరుతున్నారు.

సంయుక్త కర్ణాటక రాష్ట్రమునే స్వప్నం సఫలీకృతం కావడానికిగాను ఈప్రశ్నను తీసుకోవలసిందిగా మైసూరు రాష్ట్ర శాసనసభ, మైసూరు పదేశ్ కాంగ్రెసుకమిటీని ఈ సభ్యులు కోరారు.

వారు యింకా యిలా తేల్కొన్నారు:

'మీరు శేషాద్రి కమిటీ నివేదికపై తమప్రశ్నను త్వరలో చర్చించుచున్నందున మా అభిప్రాయాలను ఈ సందర్భంలో తెలియజేయడం అవసరమని భావిస్తున్నాము. కన్నడ ప్రజలు ఎక్కడ నివసించే వారైనా ఈ సమస్య వారికి అతిముఖ్యమైనది. మైసూరులో నున్నా వేరుచోటనున్నా కన్నడ ప్రజలు ఒక్క రాష్ట్రం పరిపాలనక్రింద నివసించవలసిన సమయం వచ్చింది. మీరు ఈ విషయమై తీసుకొనబోవు నిర్ణయం మన చిరకాల వాంఛితానికి అనుగుణంగా ఒక ముఖ్య నిర్ణయంగా వుంటుందని మాకు తెలుసు.

'మైసూరు బయటగల కర్ణాటక ప్రాంతం మైసూరుతో సమానంగా వుంది.

శేషాద్రికమిటీ ప్రతిపాదిత కర్ణాటకరాష్ట్ర సరియైన చిత్రాన్ని యివ్వలేక పోయినందుకు విచారిస్తున్నాం. రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషనవారి వివరాలకై శేషాద్రి కమిటీ మైసూరు వెలుపలి ప్రాంతంలో ముఖ్యమైన వారిని సంప్రదించలేదు. అధికారవర్గాలవల్ల వచ్చిన సమాచారంపైనే వారు ఆధారపడినారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ త్వరలో భారత ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించవచ్చును. కమీషన్ ఈ విషయమై మైసూరు శాసనసభ ప్రభుత్వ అభిప్రాయాల్ని తెలుసుకోగోరుతుండవచ్చును. ఐక్య కర్ణాటకం ఏర్పడాలనే మన చిరకాల వాంఛితాన్ని యిప్పుడు నిర్లక్ష్యంచేస్తే అది కాలవ్యవధి లేకుండా వాయిదా పడుతుంది. అలాజరిగితే తరువాతి తరాలు మనందరినీ దీనికి కారకులుగా భావిస్తాయి.

అందువలన మీరు తమనమస్యను సక్రమంగా పరిశీలించి ఐక్య కర్ణాటక వాంఛితాన్ని నెరవేర్చేటట్లు చేయగలరని ఆశిస్తున్నాము

(యు-పి-ఐ)

ఓపానదిపై రిజర్వాయరు డాం

బీహారు ప్రభుత్వ మంజూరి

పాట్నా, ఫిబ్ 17

ఓపానదికి ఒక రిజర్వాయర్ డాం నిర్మించడానికి బీహారు ప్రభుత్వం మంజూరిచేసింది. ఈడాం రాంచి జిల్లాలో నిర్మించబడుతుంది. ఇదిపూర్తి అయితే 1700 ఎకరాలభూమిని సేద్యము చేస్తుంది.

ఇంతకుముందు మంజూరి అయిన బక్రా-ఓపా ఇరిగేషన్ ప్రణాళిక యిప్పుడు విరమించుకోవడింది. ఈ ప్రాజక్టు పని ప్రారంభ మయ్యేముందే ఈ రిజర్వాయిరు డాంకు స్థలం నిర్ణయమయింది. దీనికి రు. 7,21,000 ఖర్చవుతుందని అంచనా వేయబడింది.

గవర్నర్లు రాజప్రముఖుల సమావేశం

నిజాం నవాబు హాజరుకారాట

హయిద్రాబాద్, ఫిబ్ 17

ఫిబ్రవరి 25, 26 తేదీలలో ఢిల్లీలో ప్రెసిడెంటు ఏర్పాటుచేస్తున్న రాజప్రముఖులు, గవర్నర్ల సమావేశానికి హయిద్రాబాదు రాజప్రముఖు నిజాం నవాబు హాజరుకావడం లేదని తెలుస్తున్నది-

ఈసమావేశానికి హాజరు కాకపోవడానికి ముఖ్యకారణం ఏమైనా తన మొదటిభార్య మరణం, కొంతకాలంగా తాను అనారోగ్యంగా ఉండటం కారణమని భావించబడుతున్నది.

భారతదేశం రిపబ్లిక్ అయిన తరువాత గవర్నర్లు, రాజప్రముఖులసమావేశంలో హయిద్రాబాదు ఒకేఒక్కసారి పాల్గొన్నది. అప్పుడు నిజాం తన జీవితంలో మొదటిసారిగా విమానంలో ఢిల్లీ వెళ్ళాడు- యు-పి-ఐ

పెప్సూలో మాజీ సైని

అందము గాను

శుభ్రము గాను

సువాసన గాను

ఉంచే సమయము

ఆఫ్ఘాన్ స్నో

స్త్రీయొక్క సౌందర్యమును పెంపొందించుటకు దర్శనము లోలంతయు మంచి మెత్తగా ఉంచును.

అఫ్ఘాన్ స్నో

పాటన్‌వాలా

స్థానిక పరిపాలనలో పార్టీ ప్రమేయాలు

అవకాశం లేదని యు.పి. ముఖ్యమంత్రి ప్రవచనం

ముసోరి, ఫిబ్ర 17

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ మునిసిపల్ బోర్డువారి పాలనన్మానానికి సమాధానమిస్తూ స్థానిక స్వపరిపాలనా రంగంలో పార్టీ ప్రమేయాలకు స్థానం లేదన్నారు.

సామాన్యజనులకు రాజకీయప్రవక్తి లేని పేదక అవసరమని దేశమానుష్య శక్తిని నమ్మకరించాలని చెబుతూ ప్రజలు దేశక్షేమం దృష్ట్యా సంకుచిత భావాలను విడనాడాలన్నారు.

కొండ ప్రదేశాలలో యాత్రప్రదేశంలో ప్రయాణీకుల పరిశ్రమను పెంపొందించడానికిగాను రాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరం ప్రయాణీకుల బ్యూరోను స్థాపించడానికి నిర్ణయించినదన్నారు.

కొండ ప్రదేశాలలోని వ్యాపార వాణిజ్య సంస్థలు నూతన పోషకుల అవసరాలను తీర్చడానికి వీలుగా తమ అమ్మకాన్ని అభివృద్ధి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రయివేటుపరిశ్రమలకు ప్రోత్సాహం

ప్రభుత్వం అధికంగా ఇవ్వగలదని కేంద్ర ఉత్పత్తి మంత్రి

బొంబాయి, ఫిబ్ర 17

కేంద్రఉత్పత్తిమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రయివేటు పరిశ్రమ అభివృద్ధికి విస్తరణకు ప్రభుత్వం అన్ని విధములయిన ప్రోత్సాహం ఇవ్వగలదని హామీ యిచ్చాడు.

నిన్న సాయంత్రం అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘసభ్యులతో మాట్లాడుతూ ప్రయివేటు పారిశ్రామిక శక్తులు జాతీయ దృక్పథంతో ఎక్కువగా ఆలోచించవలసి ఉన్నదని కోరారు వీరు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి దేశం నేడు పారిశ్రామిక అభివృద్ధి ప్రాంగణంలోఉన్నదని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో దేశం పారిశ్రామికంగా ఎక్కువ అభివృద్ధిని పొందగలదని వీరన్నారు. ఉత్పత్తి అధికంచేసి ఎక్కువ ఉద్యోగావకాశాల కల్పించవలెనని అన్నారు వీరు.

యు-పి-ఐ

గులామ్ మహమద్

ఐరోపానుండి కరాచీకి తిరిగి రాక

కరాచి, ఫిబ్రవరి 17

పాకిస్థాన్ గవర్నర్ జనరల్ గులామ్‌మహమద్ యూరోపు నుండి కరాచికి తిరిగివస్తున్నారు. వీరు ఇక్కడికి వస్తున్న టర్కీ అధ్యక్షుని ఆహ్వానందుటకై రావడం జరుగుతున్నది.

పాకిస్థాన్ నౌకాదళపు ఒకజట్టు కూడా అరేబియా సముద్రములోకి టర్కీ అధ్యక్షుని తోడితెచ్చుటకై వెళ్ళినది.

టర్కీ అధ్యక్షుడు పాకిస్థాన్ సందర్శనం మంత్రి కెంటు వచ్చిన పాకిస్థాన్ పర్యటించగలడు. యు. పి. ఐ.

నేపాల్ యువరాజు

స్వదేశానికి రాక

ఖట్మండూ, ఫిబ్ర 17

నేపాల్ యువరాజు ఒక వారం తరువాత ఖట్మండూకు తిరిగి వచ్చాడు. వీరు తమ తండ్రి త్రిభువనుడు కలియుటకు ఐరోపాకు వెళ్ళి ఉండిరి.

మంత్రులు అధికారులు రాజకీయ పార్టీల నాయకులు విమానాశ్రయం వద్ద వీరికి స్వాగతం చెప్పారు.

యు-పి-ఐ-

వెనుకబడిన తరగతుల దృష్ట్యా ఆలోచించరాదు

మంత్రి మెహిదీ నవాజ్ జంగ్ ఉద్బోధ

హైదరాబాద్, ఫిబ్ర 17

నేడు ఏ వర్గంవారూ వెనుకబడిన తరగతులపై భావంతో ఆలోచించరాదని, ప్రభుత్వం అట్టి విభేదాన్ని రూపుమాపడానికి తనచర్యలు గైకొంటున్నదని ఆరోగ్య, గ్రామ పునర్నిర్మాణ శాఖామంత్రి నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్ బహదూర్ పద్మశాలి హాస్టలు వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

వేగం మెహిదీ నవాజ్ జంగ్ వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు.

పద్మశాలి హాస్టలు అధ్యక్షుడు శ్రీ రామప్ప ప్రవచంగిస్తూ పద్మశాలి కులం కొన్ని నడుపాయాలు పొందేటట్లు దానికి సహకరించాలని మంత్రిని కోరారు.

మాజీ మేయరు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు కూడ ప్రసంగించారు. (ఎ.ఎన్.ఎస్.)

చైనా దేశపు చిలగడ దుంప

భారతదేశమందు ఎక్కువ పంటను ఇచ్చుచున్నది

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 17

చైనారకపు తెల్ల చిలగడ దుంప ఇక్కడి స్థానిక రకములకన్నా ఎక్కువపంట పండుతున్నదని తెలుప బడుతున్నది. ఢిల్లీలోని భారతవ్యవసాయ పరిశోధక సంస్థ దీనిని వివిధరకములగల చేలలు మరియు శీతోష్ణస్థితులు యందు పండించి చూచినది. ఇది ఎకరమునకు 125 నుండి 255 మణులు పండుచున్నది.

ఈచైనారకపు చిలగడదుంప ఎక్కువఉత్పత్తి శక్తికలది. ఇది యెక్కువ కండ గలదిగాను ఉడికించిన ఎక్కువ తేమఉండి నార తక్కువగా ఉండి అధికతీపికలదిగా ఉండగలదని తేలినది.

యు. పి. ఐ.

యుద్ధాలు నిషేధింపబడాలి

ఇటలీ ప్రధాని అభిప్రాయం

లండన్, ఫిబ్ర 17

నేడు జాతినత్వం వివిధంగా నిషేధింపబడినదో అదేవిధంగా యుద్ధాన్ని కూడా నిషేధింపవలసిన అవసరం కలదని ఇటాలియన్ ప్రధానిమెదిసి స్కెల్బా ఇక్కడ పత్రికా ప్రతినిధి ముచ్చటిస్తూ తెలిపాడు.

విదేశీ పత్రికాసంఘం తమ గౌరవార్థం విర్పాటుచేసిన విందునందర్భంలో వీరు మాట్లాడుతూ హైడ్రోజన్ బాంబువల్ల కలుగుతున్న భయం శాంతికి పెట్టనికోటవంటిదని మనం అటంబాంబులనూర్చి అధికంగామాట్లాడేదానికంటె శాంతి మరియు యుద్ధ సమస్యల చర్చించుకొనవలెను" అని అన్నారు.

ఇటలీ ప్రధాని తాను అట్లాంటిక్ ఒప్పందానికి కట్టుబడి ఉండగలమని అన్నారు. అట్లాంటిక్ దేశాలు యుద్ధాన్ని కోరేహింసలో విశ్వాసంకల దేశాలకు వ్యతిరేకంగా బలీయమైన కేంద్రంగా రూపొందవలెనని వీరన్నారు. ఇంకా వీరు ఇటలీ ఐరోపా సమైక్యతను కోరుతున్నదని అంతర్జాతీయ ఉద్రిక్త తగ్గవలెనని కోరారు. (యు. పి. ఐ.)

ప్రధాని జాతీయ సహాయనిధి

కొత్తఢిల్లీ, ఫిబ్ర17

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోతో ప్రధానినెహ్రూ జాతీయ సహాయనిధికిగాను రు. 50 వేల విరాళాన్ని అందించారు. (యు.పి.ఐ.

శ్రీశార్ఙ్గదేవ సంగీత విద్యాపరిషత్తు

ద్వారం వెంకటస్వామినాయుడు గారి ఫిడేల్ సోలో

హైదరాబాద్, ఫిబ్ర 17

శ్రీశార్ఙ్గదేవసంగీతవిద్యాపరిషత్తు కృతీయ వార్షికోత్సవానికి సోమవారంనాడు రెవెన్యూమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. ఆలిండియా రేడియో ప్యానల్‌కళ మిటీ సభ్యులు గాయకరత్న శ్రీచిలకలపూడి వెంకటేశ్వర శర్మ (విజయవాడ) తొలిరోజు కార్యక్రమానికి అధ్యక్షతవహించిరి.

రాష్ట్రములోని లాక్షణికమగు సంగీతమును పెంపొందించడానికి ఏర్పడిన ఈపరిషత్తు ఉత్సవాలు బరకత్‌పూరాలోని ఆంధ్రయువతీమండలి భవనంలో ప్రారంభమైనవి.

మొదటిరోజున అధ్యక్షుని గాత్రము అనేక కీర్తనలు శ్లోకములన్ని ఆనందపరిచినవి. వయస్సులో చిన్నవాడైనా శేఖర్మగారు విద్వాంసుల్ని, సామాన్య ప్రేక్షకుల్ని తన్మయుల గావించేటట్లు వివిధచిత్రాన రీతుల గానంచేశారు. కర్ణాటక సంగీతంలో యింతటి ప్రవీణులు చాల అరుదుగా నున్నారు.

15వ తేదీమంగళవారం రోజున సాయంత్రం 6-30నుండి 10-30వరకు శ్రీ అయ్యగారి సోమేశ్వరరావుగారి వీణాగానము ఆంధ్రయువతీమండలిహాలులో చేరిన పేలాది ప్రజానీకాన్ని నమ్మోహనమొనర్చి మన్యలో లేవకుండా చేసింది. ఆయన శిష్యుడైన 21 ఏండ్ల పి. సోమేశ్వరరావు గారు తరువాత గానంచేశారు. కొందరు ఈ సంగీత ప్రజ్ఞను ప్రశంసిస్తూ సంక్షిప్త ప్రసంగాలు కావించారు.

చదలవాడ కృష్ణమూర్తి గారి మృదంగవాద్యాన్ని, అన్నవరపు గోపాలంగారి ఘటవాద్యాన్నికూడ ప్రేక్షకులు తనివితీర ఆనందించారు. 'లాలి పాట'కూడ పాడబడింది.

16వ తేదీబుధవారంరోజు సాయింత్రం సంగీతకళానిధి శ్రీద్వారం వెంకటస్వామి నాయుడుగారి ఫిడేలు,సోలో కార్యక్రమంలో ఆంధ్రేశకులు కూడ ఎందరో పాల్గొని ఆనందడోలికలలో తేలిపోయారు. ఇంతకుముందు శ్రీ పర్సా వెంకటేశ్వరరావు గారి ప్రసంగం, శిరోమణి కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, నారాయణరెడ్డి గారల పద్యాలు చదువబడినవి.

ఆకర్షకమైన విగ్రహం లేకపోయినా ఆంధ్రుడేఅయినా భారతఖ్యాతి నార్జించిన సంగీతరత్నాకర శ్రీద్వారం వెంకటస్వామి నాయుడు గారితో ఫిడేలువద్ద సాటి రాగలవారు లేరు. ఆయన కార్యక్రమానికి సుమారు రెండేల మంది ప్రజలుహాజరైనారు. నేటి రాత్రి శ్రీనాయుడు గారు హయిద్రాబాద్ రేడియోగుండా తమ వాద్య సంగీతాన్ని బ్రాడ్‌కాస్టు చేశారుకూడ.

విదేశాలలో భారత ప్రతినిధులు

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 17

విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రస్తుత సహాయ కార్యదర్శి శ్రీ ఎఫ్ పాటాలోల్ అను బి. ఎస్. పోపాను స్విడ్జర్లాండ్‌లో భారత మంత్రిగా నియమించబడినారు.

పాకిస్థాన్‌లో ప్రస్తుతం భారత హైకమీషనర్‌గా పనిచేయుచున్న డా॥ మోహన్‌సింగ్ మెహతా స్విట్జర్‌లాండ్‌లో భారత రాయబారిగా నియమించబడినారు. మారిషస్‌లో భారత ప్రభుత్వ కమీషనర్‌గా ఇప్పటివరకు భారతాధ్యక్షునికి సైనిక కార్యదర్శిగా పనిచేసిన మేజర్ జనరల్ శ్రీమ్ సేన్ చటర్జీ నియమించబడినాడు.

యు. పి. ఐ.

జిందా తిలస్మాత్

సర్వరోగనివారిణి

తలనొప్పి, దగ్గు, జలుబు, కొరిజా, డి సెంటరి, కడుపు నొప్పి, ప్లేగు, కలరా, తేలుకాటు మరియు అన్ని విధములైన శరీర నొప్పులకు.

ఎల్లప్పుడు ఒక సీసా ఉంచండి.

ప్రతిచోట అమ్మబడును.

రు. 1-8-0; 0-12-0; 0-60.

జిందా తిలస్మాత్

టప్పా ఖాన, జిందా తిలస్మాత్

హయిదరాబాద్ (ద.)

ఈ సంవత్సరమునకు మహత్తర చిత్రము.

ఫిలిమ్‌ఆర్ట్స్‌వారి గొప్ప కానుక

మీరాబాయ్

కు॥ గీతాబాలి, దేవానంద్, కె. యెన్. సింగ్.

నిర్మాత:-టి. ఆర్. ఫతేచంద్. దర్శకత్వము:-రాజ్ ఖోస్‌ల. సంగీతము:-యస్. దత్త.

ప్లేబాక్:-గీతారాయ్, ఆషా భోస్లే, హేమంత్ కుమార్.

త్వరలో మీ అభిమాన థియేటరులయందు రానున్నది

ఆల్ ఇండియా ఫిలిమ్ కార్పొరేషన్,

నేటి రాత్రి 12 వ వారం. నేటిరాత్రి

విజయా వారి 'మిస్సమ్మ' (తెలుగు)

ప్యారమౌంట్

సికింద్రాబాదు.

(Trupix) విజయా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

జెమిని వారి

'బహుత్ దిన్ హువే'

దిల్‌షాద్ స్టేట్ చిత్ర

హయిద్రాబాదు హయిద్రాబాదు సికింద్రాబాదు.

CIMA రాజశ్రీ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

బిమల్‌రాయ్ ప్రొడక్షన్స్

"నౌకరి"

తారలు: కిషోర్‌కుమార్, షీలరమణి, నూర్, అచల, కన్నయలాల్.

నిర్మాత దర్శకుడు: బిమల్ రాయ్.

ఒకే పర్యాయము:-

ప్రభాత్ ప్యారడైజ్ తిరందాజ్.

హయిద్రాబాదు. సికింద్రాబాదు. గుల్బర్గా.

నేడు 3-30 గంటలకు మ్యాట్నీ.

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్ వారి రిలీజ్.

(Cima) డిస్ట్రిబ్యూటర్లు: రషీద్ మెహతా అండ్ కో. 8 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు.

మహాశివరాత్రికి గొప్ప ఆకర్షణీయ చిత్రము.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

నిజమైన భక్తులనే స్త్రీలను పురుష దేవులు బలపరిచిన తగలదని చెప్పబడియున్నది. స్త్రీ యొక్క గొప్పదనమును చూడండి.

'శివరాత్రి' (హిందీ)

దర్శకత్వము: జయంత్‌దేశాయ్. సంగీతము: చిత్రగుప్త.

తా: నిరూపరాయ్, త్రిలోకపూరి, మీనాక్షి, మనోహర్‌దేశాయ్, నిరంజన్‌శర్మ.

గొప్ప సంగీతం పాటలు గాథ.

20 వ ఫిబ్రవరి ఆదివారం 4 ఆటలు

8-30, 6-30, 9-30, 1-0.

రాయల్ మినర్వా క్రిష్ణా

హైద్రాబాదు. సికింద్రాబాదు. హైద్రాబాదు.

ఫిలిమ్ షో రిలీజ్.

హీరా ఫిలిమ్స్ వారి కానుక.

'చాందినిచౌక్'

తా: మీనాకుమారి, శేఖర్, స్మృతిబిశ్వాస్, కుమారి, ఆగ, జీవన్, క్రిష్ణకుమారి,

ఒకే పర్యాయము:

జమ్‌షెడ్ మహల్ కమల్ మనోహర్

హయిద్రాబాదు. హయిద్రాబాదు. సికింద్రాబాదు.

Trupix) గిరీష్‌చిత్రా 6 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు ద్వారా విడుదల.

3 ట్రేడ్ యూనియన్ లీడర్ల అరెస్టు

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద

కొత్త ఢిల్లీ, ఫి.బ 17

పిరెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద ఢిల్లీలో ముగ్గురు ట్రేడ్ యూనియన్ నాయకులు అరెస్టు చేయబడినారు. అరెస్టు చేయబడినవారు వి. డి. జోషి, డేమ్ సాగర్ గుప్తా, రామ్‌చందర్ శర్మ. (యు-పి-ఐ)

నోటీసు

తహసీలు కార్యాలయము, వరంగల్.

మెమొరాండము నెంబర్:- 93/12/54.

విషయము,-

కౌల్దారి నిబంధనము (34) ననుసరించి కౌల్దారి శ్రీ కోలన్‌పల్లి నుండి పేరు తొలగించుట.

వాది.

చక్రవర్తుల శేషాచారి.

ప్రతివాది.

ఘనులోతువాలు వగైరా.

శ్రీ ఘనులోతువాలు, చంద్రు, నుంఘ్యా సా॥ కోలన్‌పల్లి తాలూకా వరంగల్.

ఇందుమూలముగ తెలియచేయునది ఏమనగా పై నుదహరించిన విషయములో ది/ 5-3-1955 శనివారము రోజున యీ ఆఫీసులో కౌలుదారి కమిషన్ ఎదుట విచారణ జరుగును. కావున నీవు స్వయముగా లేక వకీలు లేక ముఖ్త్యారు ద్వారా సంబంధించిన కాగితపత్రములు మరియు సాక్ష్యులతో నిర్ణయితవేళకు ఈతహసీలులోహాజర్ కావలయును లేనిచో ఆపిలా కార్యాయి చేయనగును. తదుపరి ఎవరిది ఏవిధమైన ఈ కేసుకు సంబంధించిన విషయములు వినబడవు.

తహసీలుదార్,

వరంగల్.

మా వద్ద ప్రఖ్యాతిచెందిన

డీజిల్

ఆయిల్ యింజన్ల

ఒరిజినలు స్పెరుపార్టు చవుక ధరలలో దొరుకును.

పికో యిండియా

1, దుర్గాభవన్,

కింగ్స్‌వే, సికింద్రాబాదు

వాడిచ్యుత్పాదకాలు

గుబ్బాబుచ్చయ్యగారి

వెంకటేశం కమీషన్ ఏజంటు

(కల్లాకు రేట్లు)

హైద్రాబాద్ 17-2-1955

120 శేర్ల	పల్లా	ఒక్కంటికి
పత్తి	190-0-0	140-0-0
పెనర్లు	22-0-0	24-8-0
జొన్న నియ్యం	31-0-0	34-0-0
సింంగ్లు	33-0-0	36-0-0
సాంబ్రుకొత్తది	34-0-0	36-8-0
సాంబర్లు	45-0-0	54-0-0
నూకలు	18-0-0	22-0-0
కందులు పెద్దవి	20-8-0	24-4-0
కందులు చిన్నవి	19-4-0	19-8-0
మినుములు	30-0-0	32-4-0
లంకలు	17-8-0	17-12-0
సెనగలు	23-0-0	23-2-0
ఉలవలు	12-8-0	13-3-0
వెల్లం	24-0-0	28-0-0
తెల్లజొన్నలు	19-0-0	22-14-0
మిరపకాయలు	80-0-0	110-0-0
ఉల్లిగడ్డ కొత్తది	6-0-0	10-0-0
చింతపండు	26-0-0	36-0-0
నువ్వులు	27-0-0	28-0-0
తెల్లనువ్వులు	50-0-0	60-0-0
ఇలాతివలువుచిన్నది	(నం॥13)	32-0-0
బోధన్ శక్కరి	(నం॥3)	86-8-0
ఆముదాలు	28-6-0	28-7-0
పెద్ద కందిపప్పు	31-0-0	32-0-0
చిన్న కందిపప్పు	25-0-0	27-0-0
శనగపప్పు	29-0-0	30-0-0
పెసరపప్పు	32-0-0	36-0-0
మినుపపప్పు	47-0-0	48-0-0
లంకపిండి		26-8-0
16 శేర్ల మణుము		
ధనియాలు	5-8-0	6-0-0
మెంతులు	8-8-0	8-4-0
జీలకర్ర	3-8-0	4-0-0
12 శేర్ల మణుము		
అల్లం	5-0-0	6-0-0
యెల్లిగడ్డ	1-8-0	2-8-0
పల్కుమూరి		9-4-0
40 శేర్ల మణుము		
నెయ్యి	100-0-0	110-0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయబడినవి. గిట్టినవర్తకులు ఎవరైనా వచ్చును. తెప్పించుకోవచ్చును.

న్యూయార్క్ వత్తిడి

న్యూయార్క్	ఫిబ్ర 17
ప్రారంభం	34.33
ముగింపు	34.28

6 వమహత్తర వారం

నవకళా నికేతన్ వారి

'చక్రధరి'

ప్యాలెస్ టాకీస్ హైదరాబాదు.

(Trupix) జగత్ పిక్చర్స్‌ద్వారా విడుదల.



గ్రామ వార్తలు

హిందీ పరీక్షలు

దుబ్బాక, 14-2-55

మెదకజిల్లా దుబ్బాక గ్రామములో కాసోజు లక్ష్మణాచార్యుల వ్యవస్థాపకత్వమున 92 పరీక్షార్థులతో హైదరాబాదు రాజ్య హిందీ ప్రచారసభ పరీక్షాకేంద్రము స్థాపించబడి యుండెను. 13వ ఫిబ్రవరి రోజున స్థానిక ప్రభుత్వ పాఠశాలలో హిందీ పరీక్షలు జరుపబడినవి. 70 పరీక్షార్థులు పరీక్షకు హాజరు అయినారు. ప్రవేశ్, ప్రథమ, మధ్యమ, ఉత్తమ పరీక్షలు ఈ కేంద్రమున విజయవంతముగా నిర్వహింపబడినవి.

నిజామాబాద్ వార్తలు

నిజామాబాద్ ఫిబ్ర 16

అడిషనల్ కలెక్టర్ తాహవర్ అలీ పోత్సాహంతో ప్రారంభం కానున్న టోర్నమెంట్సులో సు మారు 150 జట్టులు పాల్గొనగలవని తెలుస్తున్నది.

రు. 17,000 ఖర్చు అంచనా వేయబడిన పాఠశాల భవన నిర్మాణానికి పట్టణములోని ముస్లిం పంచాయితీ కమిటీ రూ. 4 వేలు సేకరించినది. ప్రభుత్వం మిగిలిన దానిని యిస్తుందని తెలుస్తున్నది. డిప్యూటీ కలెక్టర్ విద్యాశాఖాధికారులు భవనంనిర్మించే స్థలాన్ని పరిశీలించారు.

వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డా॥ ఎల్. డి. ఖత్రి మార్చి 2వ తేదీన యిక్కడికివచ్చి ఆరోగ్య శిక్షణను పొందిన పాఠశాల ఉపాధ్యాయులకు బహుమతులునర్టిఫికెట్లుపంపకం చేస్తారు. సివిల్ సర్జన్ డా॥ ఎల్.ఆర్. దేశ్‌పాండే తతంతరగతుల్ని నిర్వహించారు. నిజామాబాద్ శాఖ భారతవైద్యసంఘం దీనిని యేర్పాటు చేస్తుంది.

విద్యార్థుల నిర్మాణ కృషి

టేక్మాల్, ఫిబ్ర 16

శ్రీ సత్యయ్య ప్రధానోపాధ్యాయుల వారి నాయకత్వమున ఇచటి విద్యార్థులు బడిబాటి శేరు కొరకు దీర్చుటకు తేది 4-2-55 శుక్రవారం నుండి పండిత రాచవీరదేవర సూరయోపాధ్యాయుల సహకార ప్రోత్సాహములతో 15-2-55 శుక్రవారం వరకు పట్టుదలతో కృషిచేసినారు. ఈ బావిలో నుంచి తీర్థమే పడినది. ప్రతిదినము బడి ముగియగానే 1 గంట బావి త్రవ్వకమునకు బూనుకొనినారు.

మొత్తము 12 రోజులలో ఈ నూతి త్రవ్వబడినది. పనిముట్ల పరికరములు స్థానిక పంచాయితీ కమిటీవారు పంపగినారు.

.....

గంగపుత్ర సహకారసంఘ సమావేశం

మొలంగూర్, ఫిబ్ర 13

తాలూకా హుజూరాబాద్ మొలంగూర్ గంగపుత్ర సహకారసంఘసభ తేది 13-2-55 న జరిగినది. సభకు వందకుపైన సంఘీయులు హాజరైరి. శ్రీ ఎస్.వి. మోతి కో ఆపరేటివ్ సూపర్వైజర్‌గారు అధ్యక్షత వహించిరి. ఆహ్వానముపై శ్రీ నాగుల కొమురయ్య దీటి రాజనరసయ్యగార్లు కరీంనగరం గంగపుత్ర సహకార సంఘం ప్రముఖుల సభలో పాల్గొనిరి. వార్షిక రిపోర్టు శ్రీ కన్న రాజయ్య కార్యదర్శిగారు చదివి వినిపించిరి. సభలో తీర్మానాలు ఆమోదింపబడినవి.

అడవి ఏనుగచే మరణం

అగర్థలా, ఫిబ్ర 17

ఒక్కడికి పదుమైళ్ళదూరంలోకల ధుబ్‌చరావద్ద ఒక అడవిఏనుగ ఒకనిని పట్టి చంపివేసినది. ఈ సంఘటన 13వ తేదీన జరిగినది.

యు-పి-ఐ.

పొత్తెపహాడు గ్రామాభివృద్ధి

పొత్తెపహాడు, ఫిబ్ర 17

శ్రీజనార్దనరెడ్డి ఎం.పి, నాగర్‌కర్నూలు తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు రాపురం జంగారెడ్డి గారలు ఇటీవల పొత్తెపాడు గ్రామమునకు వచ్చి ప్రజల సమస్యలను గ్రామాభివృద్ధికి చేయవలసిన పనులను విచారించారు. గండ్లుపడిన మూడుకుంటలు మరియు మొగళ్ళచెర్వు కాలువ మరమ్మతులకు మంజూరు చేయించుటకు వాయిదా వేసినారు. ఈగ్రామమందు ఒకపోస్టాఫీసు ఏర్పాటుకు సూచన మంజూరు ఇప్పించగలమని తెలిపినారు

(ఇ. పి,

కాంగ్రెసు మార్క్సిస్టు సోషలిజం

మహాదేవ్ సింగ్ వివర్శ

హైదరాబాద్, ఫిబ్ర 16

హైద్రాబాద్ రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ వి. ఎస్. మహాదేవ్ సింగ్ ఒక ప్రకటన చేస్తూ "నెహ్రూ మార్క్సు సోషలిజం భూటకం కాబట్టే మేము పి.ఎస్.పి.లో ఉండిపోవడం తప్పుతుంది" అన్నారు. "సోషలిస్టుపార్టీలో ఆయన పరిస్థితిని అమోదించినవారు పార్టీని విడిచి నెహ్రూను అలపరచాలి" అని మహాదేవ్ సింగ్ అన్నారు.

ఆవడి సోషలిజాన్ని ఎన్నికల ఎత్తుగడ అని తేల్చాంటూ మభులిమేచేసిన వర్గకుటనను తొమ్మిదిమంది లోకసభ సోషలిస్టులు ఖండించడంపై వ్యాఖ్యానిస్తున్న శ్రీ మహాదేవ్ సింగ్ కాంగ్రెస్ సంస్థ, స్వాతంత్ర్యానంతరం దాని పాత్రనుగురించి ఎరిగున్న వారెవ్వరూ ఆవడి నిర్ణయాన్నిగురించి తప్పుడు అంచనా వేయరని అన్నారు. సామాన్య మానవుడు నిజమైన సోషలిజానికి భూటకపు సోషలిజానికి వ్యత్యాసాన్ని గమనించడానికి ఎవరు ఆసాంఘిక ఆర్థిక అసమానత్వాలను గుర్తించి వాటితో పోరాడుతున్నారో తెలుసుకోవాలి. క్లుప్తంగా చెప్పాలంటే మన వాదాలను కార్యాచరణతో సరిచేయాలి." అన్నారు.

"కాంగ్రెసు ఇంతకాలం ఉపయోగించిన భాషను వాడటంలేదని కొందరు సోషలిస్టులు సంతోషిస్తున్నట్టున్నారు. దీనిలో ఒక ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మనం కాంగ్రెసును సంస్కరిస్తున్నామా, దానికి ప్రత్యామ్నాయంగా ఉన్నామా? అనేదే ఆ ప్రశ్న. మనం సంస్కరణపాత్రనే వహిస్తే పార్టీవ్యవస్థగా రూపొందించవలసిన అవసరం లేదు. మనం బ్రిటన్‌లోని ఫేబియన్ సోషలిస్టులవలె ఒక సంస్థగా మారితే చాలు. కాని కాంగ్రెసు ప్రత్యామ్నాయంగా ఆర్థిక, సాంఘిక వ్యవస్థను మార్చే ప్రయత్నం చేయగోరితే దగ్గరివారివారికొరకు పోరాడుతూ, నిర్మాణకృషి జరుపుతూ సంస్థను విస్తరింపజేయాలి" అన్నారు.

"పరిస్థితిపై నా అభిప్రాయం గమనించాలి. ఇట్టి సమస్యపై పార్టీలో విభిన్నాభిప్రాయాలు కూడదు. విచ్ఛిత్తి విప్పడకముందే ఈదళము అధిగమించుదాము" అని సింగ్ అన్నారు.

(యు.సి.ఐ)

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం నేటి సాయింత్రం 6 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగుతుంది.

రేడియో

హైద్రాబాదు

ఆదివారం ఫిబ్రవరి 20

411.0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 *సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ సమీక్ష 7-00 (తె. బా,) 7-15 ఆర్- స్వామినాథన్ 7-45 కన్నడ పాటలు: భజన్ 8-00 అం. బా, 8-15 హిం. బా, 8-30 జకీర్ అలీ: భజన్ 8-45 కన్నడ పాటలు: గీత్ 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30*రాగధరి (రి), 12-50 మ. బా, 1-00 ఆర్ స్వామినాథన్ 1-30 వరుసలిక్ (రి), 1-50 తె. బా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30*గీతావళి: జి. కృష్ణమూర్తి 5-45 అష్టపది 6-00 కన్నడ మున కార్యక్రమము 6-30 సుశీలా కంఠ (రి), 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ జానపదగీతాలు: జి. కృష్ణమూర్తి 7-00 తె. బా, 7-15 గ్రామసీమ హైద్రాబాదులో ఉలవపంట ప్రసంగము వ్యవసాయ చారుల నుండి లేఖ 7-45 క. బా, 8-00 తెలి బా, అదృష్టమా? జనరల్ ఎల్ ఎడ్రూస్‌తో ఇంటర్వ్యూ 8-15 జకీర్ అలీ: భజన్ 8-30 కన్నయ లాల్ భజన్ 8-45 జకీర్ అలీ: గీత్ 9-00 అం. బా, 9-15 ఉ. బా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి లే) శాస్త్రీయ సంగీతము భాదిమ్ హుసేన్ ఖాన్ లతాఫత్ హుసేన్ ఖాన్ 11-00 ప్రసార సమాప్తి.

EDITED PRINTED AND PUBLISHED BY N. HAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS HYDERABAD.

నేడే

సా॥ 3 గం॥ బ్రహ్మాండమైన విడుదల.

చంద్రునివలె స్త్రీ హృదయము మారును.

అయితే పురుష వ్యక్తియుండవలెను

నిజమును తెలుసుకొనండి.

రాగిణి చిత్రస్

ఒకే పర్యాయము:

సాగర్ రాజేశ్వర్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

మార్కండేయ

వరంగల్.

ఆటలు, సమయములు: 3-0, 6-15, 9-30 గంటలు.

ప్రీప్యాసులు చెల్లనేరవు.

రాజశ్రీ రిలీజ్.

CIMA.